

ఓం శ్రీ గురు చరణ కమలేభ్యో నమః

# హోలికా సాధనాత్మక తాంత్రిక శిబిరము



**ఆదివారం, తేది. 24-03-2024**

**స్థలం - శ్రీ నృసింహనాథ్ మందిరము, పైకమల్, తా॥ పదంపూర్, జి॥ బర్‌ఘడ్ (ఒడిస్సా)**

## దుర్భాగ్య పరివర్తన్ సౌభాగ్య తారిణీ ప్రయోగము

గురువు దీక్ష ఇవ్వటము కంటే మొదలు శిష్యుడు యోగ్యుడా కాదా అని వలోచిస్తారు, వ తర్వాత ఒక సారి దీక్ష ఇచ్చిన తర్వాత ఆ శిష్యుని భారము మొత్తము గురువుపైనే ఉంటుంది. ఆ శిష్యుని తప్పులు, పాపాలు గురువే అనుభవించాలిని ఉంటుంది. ఏ శిష్యుడైతే తప్పులు పాపాలు తెలుకుని గురువు పట్ల పూర్ణ శ్రద్ధా భావనతో గురువును ప్రాయశ్చితము కొరకు ప్రాదేయ పడతాడో, అతనిని గురువు తప్పకుండా క్షమిసార్తు.

అందుకని గురువు శిష్యున్ని ఎప్పుడు శుద్ధుడిగా, చైతన్యవంతునిగా ఉంచుటకు కొత్త సాధనలు చేయిస్తారు. శిష్యున్ని పాప ముక్తున్ని, దోష ముక్తున్ని చేసి, దుర్భాగ్యాన్ని మార్చి, సౌభాగ్యాన్ని ప్రసాదించే సాధనా, హోలీ నాడు శివుడు రావణునికి మరియు భక్తుల కొరకు ప్రసాదించారు. ఈ సాధననే శిష్యులకు, భక్తులకు ఇవ్వడము జరిగింది.

సాధనా విధానము – హోలీ రోజు ప్రొద్దున్నే సద్గురుదేవుల పూజ చేసి, గురు మంత్రము 16 మాలలు జపించి, గురు దేవున చరణాలలో, ఈ విధంగా ప్రార్థించాలి, మాకు ఈ అద్వితీయ మరియు గుప్త సాధనను చేయుటకు అనుమతించి సాధనలో సఫలత కొరకు ఆశీర్వాదము ఇవ్వగలరు. ఆ తర్వాత యీ విధంగా సంకల్పించాలి, "ఎప్పటి నుండి నేను జన్మ తీసుకున్నానో అప్పటి నుండి తప్పులు, కర్మలు, అనుభవిస్తున్నానో మరియు వాటి వల్ల నేను అనుభవించే లేని మరియు చేతకాని తనము దుర్భాగ్యము పొందుతున్నానో, అపూర్ణమైన జీవితము జీవిస్తున్నానో, అలాంటి అన్ని పరిస్థితులు, దోషాలు పూర్తిగా నిర్మూలింపబడి నేను పవిత్రమైన దేహము మరియు దైవత్వమును పొంద గలగాలి, ప్రభు గురువు గారు నాకు అలాంటి వరాన్ని ప్రసాదించండి.

తర్వాత ఆ రోజు అంతా శాంత భావన మరియు సాత్విక భావన, చేస్తూ భగవతి తారా తరణి ని మనసులో కొలుస్తూ, హోళికా దహనము కంటే ఒక గంట ముందే తెల్లని వస్త్రాలు ధరించి లేదా గులాబీ రంగు వస్త్రాలు ధరించి, తూర్పు దిశ వైపు ముఖము చేసి కూర్చుని ముందు ఒక పీఠ పెట్టుకుని, దానిపై గులాబీ వస్త్రాన్ని పరచి దానిపై కుంకుమతో కలిపిన బియ్యము పోసి దానిపై గురుదేవుల చిత్రాన్ని స్థాపించి యంత్రాన్ని స్థాపించిత్రికోణాన్ని గీసి ఆ త్రికోణంలోనే ఉంగరపు వేలితో హ్లీం బీజాన్ని వ్రాసి దానిపై ఒక పంచముఖి రుద్రాక్ష పెట్టి భగవాన్ గణపతి, సద్గురు దేవుల పంచోపచార పూజ చేసి, గురు మంత్రము 5 మాలలు మరియు "గం శ్రీంగం" మంత్రాన్ని 5 మాలలు జపించాలి. తర్వాత సద్గురుదేవులనే తరా తరణి మాతగా భవించి పూజ కుంకుమ కలిపిన అక్షింతలు, గులాబీ పుష్పాలు, కేసరి (కుంకు పువ్వు) కలిపిన ఖీర్ (పాయసము) తాంబూలము మరియు లవంగాలతో చేయాలి. దక్షిణ కొరకు కొంత డబ్బును సమర్పించాలి, తర్వాత మన ఎడమ చేయి వైపు త్రికోణానికి, కుడివైపు నెయ్యి దీపము పెట్టి, దీపమునకు, రుద్రాక్షకు పూజ చేసి, తెలుపు హకీక్ మాలతో క్రింది సహస్రాన్వింధేహ తారా లేదా సౌభాగ్య తారా దేవి యొక్క మంత్రము 21 మాలలు జపించాలి.

మంత్రము –"**ఓం హ్రీం హ్లీం హ్లీం ఔం ఔం హ్రీం హ్రీం హ్రీం క్రీం క్రీం హుం హుం హుం ఫట్**

ఈ ఒక రోజు సాధన ద్వారా తప్పకుండా సాధకులు పవిత్రులై గురు కృపకు పాత్రులవుతారు, పాపాలు అన్ని కూడా కడగబడతాయి.

**సామాగ్రి -**

గురుయంత్రం మరియు చిత్రపతము

తెలుపు హకీక్ మాల, పంచముఖి రుద్రాక్ష


**శ్రీ నిఖిల్ చేతన కేంద్ర, హైదరాబాద్ (తెలంగాణ)**

**సెల్ - 9391029811, 9849069834.**